జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం జూన్ 1 2025 | www.prajajyothinews.com | పేజీలు :10



## ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లపై ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతిపత్రం





### జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా ..

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 31(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఉదయాదిత్య భవన్లో తహసీల్దార్లు, సర్వేయర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తో రెవెన్యూ సదస్సుల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని, అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం-2025 ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే వివరాలను ముందుగానే ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని, ఆయా గ్రామాల లో నిర్వహించే సదస్సులకు ఒక రోజు ముందే టాం, టాం ద్వారా ప్రచారం



కల్పించాలని, అంతేకాక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, వాట్సాప్ ల ద్వారా ప్రచారం చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని, ప్రతిరోజు సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆ రోజు వచ్చిన దరఖాస్తులపై చర్చించాలని తెలిపారు. దరఖాస్తుల డేటా కోసం ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ ను

### పొగాకు వాడటం ప్రాణానికే

# ప్రమాదం

- పొగాకు వీడండి సంతోషంగా జీవించండి
- మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి,ముక్తిదా




భువనగిరి,మే 31 (ప్రజాజ్యోతి) ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం,సందర్భంగా అవగాహన సదస్సును యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని కోర్టు ఆవరణలో నిర్వహించారు.ఈ కార్య క్రమంలో మొదటి అదనపు, జిల్లా న్యాయమూర్తి మరియు ఇంచార్జి అధ్యక్షులు,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ముక్తిదా పాల్గొని మాట్లా డుతూ,ముఖ్యంగా యువత పొగత్రాగుడుకు బానిసలు కాకూడదని,వారి శక్తి,విజ్ఞానం దేశ సంపదని,సరదాగా అలవాటుచేసుకుంటే అది,ఒక వ్యసనం లాగ మారి ప్రాణాన్ని, జీవితాన్ని ఛిద్రం చేస్తుందని తెలిపి బహిర్గత ధూమపానం నిషేధింపబ డిందని,దీనిని అతిక్రమిస్తే రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛా హక్కును కాలరాయటమేనని అన్నారు. పొగాకును అందరు విడనా డాలని దీనిని మాన్పించటంలో అందరు కృషి చేయాలని తెలిపారు.అదే విధంగా అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు ఇంచార్జి కార్యదర్శి

## ప్రజా సౌకర్యాలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

### పట్టణంలో ట్రాఫిక్ అంతరాయ నియంత్రణ

### రోడ్డుకు ఇరువైపుల ఫుట్ పాత్ ఆక్రమణ తొలగింపు

### పాదచారుల మార్గాలను ఆక్రమించకూడదు




నల్గొండ టౌన్ మే 31 (ప్రజా జ్యోతి) ప్రజా సౌకర్యార్థం పాదచారులకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ ఫుట్ పాత్ (పాదచారుల మార్గం) ఆక్రమణ గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ సి.ఐ మహాలక్ష్మయ్య అన్నారు. పట్టణంలో రోడ్డుకు ఇరు వైపుల గల ఫుట్ పాత్ (పాదచారుల మార్గం)ను మరియు రహదారులపై అక్ర

## మెరుగైన వైద్య సేవలు కల్పనకు కృషి

### -ఎమ్మెల్యే కుందురు జయవీర్ రెడ్డి



నిడమనూరు,మే 31(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రజాపాలనలో మెరుగైన వైద్య సేవల కల్పినకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదనీ అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ పథకంలోరూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు

## అంగన్వాడీ లలో జూన్ 2 నుండి ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభం

**అన్ని సెంటర్లకు మెటీరియల్ అందజేత**

**సెక్టార్ వారిగా టీచర్లకు శిక్షణ పూర్తి**

**- సిడిపిఓ రేఖల మమత**



**మిర్యాలగూడ,మే 31, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని అంగన్వాడిలలో జూన్ 2 నుండి ముందస్తు పాఠశాల విద్య (ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. శనివారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు ప్రీ ఎడ్యుకేషన్ మెటీరియల్,యూ ట్యూబ్ బోధన పరికరాలు, రౌండ్ టేబుల్స్, ప్లే మ్యాట్లు, టేబుల్స్, బుక్ షెల్ఫులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడిల్లో గత విద్యా సంవత్సరం సుమారు 70 అంగన్వాడిలకు మెటీరియల్ రాగా ప్రస్తుతం 139 అంగన్వాడిలకు మెటీరియల్ వచ్చిందని ఆమె తెలిపారు. అన్ని అంగన్వాడీలకుమెటీరియల్ అందజేస్తున్నామని ఆమె తెలిపారు. మే 31న అంగన్వాడిలకు వేసవి సెలవులు ముగియడంతో జూన్ 2 సోమవారం నుండి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సమర్థవంతంగా బోధించేందుకు టీచర్లకు సెక్టార్ వారిగా శిక్షణ ఇచ్చినట్టు ఆమె తెలిపారు. అదేవిధంగా ఐసిడిఎస్ పరిధిలో వాత్సల్య పథకం కింద 10మందికి అవకాశం ఉందని దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధిక, పద్మా, జెఎ రాములు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు

**మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్**



**గరిడేపల్లి,మే 31(ప్రజా జ్యోతి):** జీలుగు విత్తనాలు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.వానాకాలం సీజన్ కి ముప్పై క్వింటాళ్ళ విత్తనాలు ఉన్నాయని,రెండున్నర ఎకరాలకు 30 కేజీ ల బస్తా సరిపోతుందని,బస్తా ఖరీదు 4275 / రూ. ఉండగా 50 శాతం సబ్సిడీ తో 2137.50 / రూ అందిస్తున్నామన్నారు. కావలసిన రైతులు భూమి పట్టా బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని 2025 జూన్ 02 న వ్యవసాయ శాఖ కార్యాలయంకు రావాలన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ముగింపు

**సాంకేతిక రంగాల్లో యువత నైపుణ్యం అవసరం: పటేల్ వంశి రెడ్డి**

**విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న వంశీ రెడ్డి**



**ఆలేరు, మే 31(ప్రజా జ్యోతి):** నేటి విద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక రంగాల్లోనూ నైపుణ్యం సాధించాలని పటేల్ వంశి రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని వి ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ అండ్ ఆర్గనైజేషన్ లో నిర్వహించిన కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు కంప్యూటర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆలేరు మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన తరగతులకు హాజరై కంప్యూటర్ ప్రాథమిక విద్యను అభ్యసించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వంశి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి యుగంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం అత్యవసరమని, పోటీ పరీక్షలైనా, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగాలకు దరఖాస్తులైనా అన్నీ ఆన్లైన్ ద్వారా జరుగుతున్న తరుణంలో, కంప్యూటర్ శిక్షణ అవసరమవుతోంది అని తెలిపారు. ఇంతకు ముందు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలపై విద్యార్థుల్లో విశ్వాసం ఏర్పడిందనీ, అదే ప్రేరణతో మరిన్ని కోర్సులు అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందనీ నిర్వాహకులు వెల్లడించారు.కంప్యూటర్ శిక్షణకు సంబంధించి వివరాల కోసం 92955 59772 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# పొగాకు వాడటం ప్రాణానికే ప్రమాదం

**- పొగాకు వీడండి సంతోషంగా జీవించండి**


**- మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి,ముక్తిదా**




**భువనగిరి,మే 31 (ప్రజాజ్యోతి)** ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం,సందర్బంగా అవగాహన సదస్సును యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని కోర్టు ఆవరణలో నిర్వహించారు.ఈ కార్య క్రమంలో మొదటి అదనపు, జిల్లా న్యాయమూర్తి మరియు ఇంచార్జి అధ్యక్షులు,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ముక్తిదా పాల్గొని మాట్లా డుతూ,ముఖ్యంగా యువత పొగత్రాగుడుకు బానిసలు కాకూడదని,వారి శక్తి,విజ్ఞానం దేశ సంపదని,సరదాగా అలవాటుచేసుకుంటే అది,ఒక వ్యసనం లాగ మారి ప్రాణాన్ని, జీవితాన్ని ఛిద్రం చేస్తుందని తెలిపి బహిర్గత ధూమపానం నిషేధింపబ డిందని,దీనిని అతిక్రమిస్తే రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛా హక్కును కాలరాయటమేనని అన్నారు. పొగాకును అందరు విడనా డాలని దీనిని మాన్పించటంలో అందరు కృషి చేయాలని తెలిపారు.అదే విధంగా అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు ఇంచార్జి కార్యదర్శి ఎన్.శాంసుందర్ మాట్లాడుతూ పొగ త్రాగటం ఒక మానసిక రుగ్మతని,దీనిని మానివే యాలంటే తమకు తామే కౌన్సిలింగ్ చేసుకొని పొగ త్రాగే అలవాటు స్వయంగా మానుకోవాలని,పొగ త్రాగుట వలనఅనారోగ్యం పాలై తద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని జీవితమే నష్ట పోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి.స్వాతి మాట్లాడుతూ పొగాకుకు బానిసలు కాకూ డదని ముఖ్యంగా కాలేజీ విద్యార్థులకు,గ్రామీణ,పట్టణ వాసులలోని యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి పొగాకు మాన్పించటంలో కృషి చేయాలని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ అధికారి డా.ప్రీతి మాట్లాడుతూ స్వరూప్ పొగ త్రాగటం హుక్కా,పొగాకు నమలడం వంటి వాటికి బానిసలైతే అనారోగ్యసమస్యలు తలెత్తి మరియు క్యాన్సర్ బాధితు లుగా మారే విషయాలపై అవగాహన కల్పించి,జిల్లా ఆరోగ్య మరియు వైద్య శాఖ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు వి.వి.గౌడ్ మరియు జనరల్ సెక్రటరీ బొల్లేపల్లి కుమార్ మరియు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.శంకర్ లు పొగ త్రాగుట విడనాడాలని మరియు సంబంధిత చట్టాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.న్యాయ మూర్తులు పొగాకు నిర్మూలనకై అవగాహన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించి, కార్యక్రమం లో పాల్గొన్న పారా లీగల్ వాలంటీర్లకు తగిన ప్రచారం కోసం అందచేశారు. ఈ కార్యక్రమం లో భువనగిరి కోర్ట్ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్స్ కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలంకరణ మహొత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్నఆర్డీఓ కృష్ణ రెడ్డి**



**భువనగిరి,మే 31(ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా,శిశు మరియు వికలాంగుల,సంక్షేమ శాఖ అధికారి,నరసింహరావు ఆధ్వర్యం లో బాలసదనం నందు ఉన్న అనాథ బాలికకు నూతన నూతన వస్త్ర అలంకరణ శుభకార్యమును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డీఓ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ అనాథ పిల్లలు అంటే దేవుడి పిల్లలని అన్నారు.అటువంటి అనాథ పిల్లలను,తమ సొంత పిల్లలుగా భావించి చాలా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.ప్రభుత్వం అనాథ పిల్లల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమం లో సిడబ్ల్యూ సి చైర్మన్,బండారు జయశ్రీ సభ్యులు మల్లేశం శివరాజు ఇస్తారి,ఆశ ప్రోగ్రాం ఆఫీసర్ వీణ,కోఆర్డినేటర్ సత్యవతి సి డి పి ఓ లు శైలజ వెంకట రమణ,స్వరాజ్యం. జ్యోత్స్న, బీబీ ఆర్ కోర్డినేటర్ అనంత లక్ష్మీ,డిసి పి ఓ కవిత యశోద. బాలసధనం సుపరిం డెంట్ సరిత,సఖి సిబ్బంది జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది.జిల్లా విద్యా శాఖ. మరియు జిల్లా,వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొని చిరంజీవి రేణుకను ఆశీర్వదించారు.



# మాజీ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**- ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే**

**ఆలేరు, మే 31(ప్రజా జ్యోతి):** ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆలేరు మాజీ %ూవీజ% డైరెక్టర్ పత్తి వెంకటేష్ ను శనివారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు పరామర్శించారు. వెంకటేష్ గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆమె, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంకటేష్ గారు ఆరోగ్యంగా తిరిగి ముందరి సేవలను కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఏవైనా అవసరాలుంటే మేము అండగా ఉంటాం అని తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వాస్పరి శంకరయ్య, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.



# పొగాకు ఉత్పత్తుల వినియోగంతో అనేక అనర్థాలు

## - డాక్టర్ నరేష్ మామిడి




**సూర్యాపేట టౌన్,మే 31(ప్రజాజ్యోతి):** ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న పొగాకు వినియోగాన్ని నివారించేలా ప్రతి ఒక్కరిని చైతన్యం చేయాలని జనరల్ అండ్ చాతీ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు.శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగాన్ని నివారించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు.ప్రజలు పొగాకు ఉత్పత్తులను అమ్మడం, కొనడం మానివేయాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగటాన్ని ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు.పోగాకుతో కలిగే అనేక అనర్ధాలను నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పొగాకు ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల నోటి, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు వచ్చే ప్రమాదముందన్నారు.పొగాకు ఉత్పత్తులకు, పొగతాగే వారికి దూరంగా ఉండాలని సూచించారు.పొగాకు వల్ల అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యా దయాకర్, నవిలే నాగరాజు, పేరెల్లి రియాజ్, సందీప్, మానస, సాయి, యామిని తదితరులు పాల్గొన్నారు.




# మెరుగైన వైద్య సేవలు కల్పనకు కృషి

## -ఎమ్మెల్యే కుందురు జయవీర్ రెడ్డి



**నిడమనూరు,మే 31(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజాపాలనలో మెరుగైన వైద్య సేవల కల్పినకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదనీ అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ పథకంలోరూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచి, ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. వారం, పది రోజుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయి ఫర్నిచర్, సామాగ్రి అందజేస్తామన్నారు.అనంతరం నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.56 కోట్లలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ పథకాలను ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కొనసాగించాల్సిందేనని అన్నారు.అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సేవలు అందిస్తామని, ప్రసవాలు, చిన్నారులకు టీకాలు అందజేస్తామన్నారు.

**-పార్వతీపురంలో పంచాయతీ భవనం ప్రారంభోత్సవం...**

నిడమనూరు మండలంలోని పార్వతీపురంలో ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీలకు అనుగుణంగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలను అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ వో లు కేసరవి, తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో భువనగిరి రమేష్, పంచాయతీ అధికారి కేదార్నాథ్, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట రాహుల్, ఎడవెల్లి వల్లభరెడ్డి, మేరెడ్డి వెంకట్ బాబు, కొండా శ్రీనివాస్ రెడ్డి, చేకూరి వంశీ, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, పగిళ్ల శివ,బొల్లం శీను,ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, ఉన్నం సత్యనారాయణ, చెరక శీను, మోసాల శీను, అల్లంపల్లి మైసయ్య, మేరెడ్డి వెంకటరమణ, మెరుగు శీను, అల్లంపల్లి ప్రసాద్, కృష్ణ, పంతులు తుకారం, మంగినపల్లి వెంకటయ్య, తదితరులు ,పాల్గొన్నారు..



# నిడమనూరు తాలుక కేంద్రంలో ఓపెన్ జిమ్, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

## _ నిడమనూరు స్పోర్ట్స్ అభివృద్ధి కమిటీ

**నిడమనూరు,మే31(ప్రజాజ్యోతి):** నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన ఓపెనింగ్ కు వచ్చినాసందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ కలిసి నిడమనూరు స్పోర్ట్స్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్, శాశ్వత క్రీడస్థలం (మినీ స్టేడియం)కొరకు , ప్రస్తుత గ్రౌండ్ లో డ్రైనేజీ మురికి నీటి సమస్యల కొరకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నిడమనూరులో ఒకప్పుడు కబడ్డీ వివిధ క్రీడలలో చాలా మంది నేషనల్స్ కు నిడమనూరు నుంచి ప్రాతినిధ్యం వహించారు. వాకింగ్ కొరకు సరియైన స్థలం లేనందున యువత, పెద్దలు, వృద్ధులు బాధపడుతున్నారు. వివిధ జాబ్స్ కొరకు శరీర పరీక్ష కొరకు యువత కొరకు సరైన గ్రౌండ్ లేనందున వెనుకబడుతున్నారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరగాలి. సిఎంఎస్ గోదాము దగ్గర గ్రౌండ్ లో మురికి నీటి సమస్య.వీటి విషయం పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వాటి ఏర్పాటు కొరకు మరియు పరిష్కారం కొరకు అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎస్ఎన్ రాజు, పెదమాము రాజు, పోలే యాదగిరి, కోలా శ్యామ్, కొండోజు కృష్ణ చారి, అనుములశివ, పార మోహన్, గన్నెపాక మహేష్, పెలపొల్లు ప్రణయ్, శరత్, అక్కి ఆకాష్ , నారా బోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు ఉత్పత్తుల వినియోగంతో అనర్థాలు :జూనియర్ సివిల్ జడ్జీ మహంతి వైష్ణవి






**చౌటుప్పల్, మే 31 ( ప్రజా జ్యోతి ) :** పొగాకు ఉత్పత్తులను వాడితే అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ మహంతి వైష్ణవి అన్నారు.శనివారం లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో నిర్వహించిన ప్రపంచ పొగగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం లో ఆమె పాల్గొని మాట్లాడారు..పొగాకు వల్ల నోటి, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత సమస్యలు ఎదురవుతాయన్నారు.పొగాకు వినియోగాన్ని నివారించడం ద్వారా ఆరో గ్యకర సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. పొగాకును వాడి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో బారోసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జల్లా రమేష్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యుమ్ పాషా, మాజీ అధ్యక్షులు ఎలమొని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయ వాదులు ముత్యాల సత్తిరెడ్డి, తాడూరి పరమేష్, గంగాదేవి రవీందర్, ము న్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఎస్సై నర్సిరెడ్డి,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తనాల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు



**మిర్యాలగూడ, మే 31, ( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ మండలం పరిధిలోని కిసాన్ సీడ్స్,రైతు మిత్ర సీడ్స్ కొన్ని పట్టణ పరిధిలోని విత్తన దుకాణాలలో ఇంటర్నల్ స్క్వేర్స్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ వై.గిరిప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులను, స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు తమ దుకాణాలలో రేట్ల పట్టిక స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్నీ విధిగా నిర్వహించాలని, రైతులకు విక్రయ రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఈపాస్ ద్వారానే విత్తనాలు విక్రయించాలని ఆదేశించారు. వారితో మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇన్చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ధీరావత్ సైదా నాయక్ ఉన్నారు.

# ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లుపై ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతిపత్రం



**నిడమానూరు,మే31(ప్రజాజ్యోతి):** టియుడబ్ల్యూజే (ఐజేయు),యూనియన్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకునియోజకవర్గంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న దారిద్ర్యరేఖకు దిగువన (బి పి ఎల్ క్రింద) ఉన్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మరియు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ యూనియన్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజే (ఐజేయు) తరుపున తమరిని కోరడమైనది. తమరు మానవత దృక్పతంతో పరిశీలించి ఇంటి స్థలాలు మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మరోమారు సవివరంగా విన్నవించుకుంటున్నామని పేర్కొన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో చిత్రం ప్రసాద్, ఎంవి రమణ, ఎండి కరీం, ఎం సైదిరెడ్డి, చాపల శ్రీనివాస్, శివకృష్ణ, బత్తుల సూరయ్య, ఉమ్మడి వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, బొంగరాల శ్రీనివాస్, అశోక్, నరహరి, నామ లింగయ్య, కోటి, వక్కంటి అరుణ్, వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అట్టెం రవి , అలుగు బెల్లి వెంకట్ రెడ్డి,నాతి శ్రీను ,తదితరులు, పాల్గొన్నారు.

## ఒకేసారి మూడు నెలల సన్నబియ్యం పంపిణి : ఎమ్మార్వో వీరబాయి



**చౌటుప్పల్,మే 31 ( ప్రజా జ్యోతి ) :** లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ బియ్యం జూన్‌లోనే పంపిణీ చేయనున్నట్లు చౌటుప్పల్ ఎమ్మార్వో బి.వీరవాయి తెలిపారు.వానాకాలంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఆహార ధాన్యాల నిల్వ, రవాణాలో ఇబ్బందులు తలెత్తుతాయని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు మూడు నెలల రేషన్ కు సరిపడా సంచులను వెంట తీసుకువెళ్లి డీలర్లకు సహకరించాలని ఎమ్మార్వో కోరారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా క్రీడా సామాగ్రి అందజేత



**చిట్యాల మే 31 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని బీసీ కాలనీ విద్యార్థులకి క్రీడా సామాగ్రిని మాజీ వాటర్ సభ్యులు కాటన్ సత్తయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేశానని విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేశగోని మల్లేష్ యాదవ్, బీసీ కాలనీ యువజన నాయకులు ఆరూరి నరసింహ, బొడ్డుపల్లి శ్రీను, ఆవుల నరసింహ, నూతి మచ్చ గిరి,ఎస్కే జాంగిర్,గోలి సురేష్,ఆరూరి నాగరాజు,లోడే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని వెంటనే సస్పెండ్ చేయాలి

### -తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి

**కొండమల్లేపల్లి మే 31 (ప్రజాజ్యోతి)** మా డబ్బు సబ్ కంపోనెంట్ ప్లాన్ కింద సంవత్సరానికి అక్షరాల ఇరువై వేల కోట్లు ప్రభుత్వ బడ్జెట్లో పెడుతుంది ఆ డబ్బుతోనే మా పిల్లలకు సౌకర్యాలు కల్పించాలి మీ తాత ముత్తాతల సొమ్ము మేము ఏమైనా అడగడం లేదమ్మా అన్నిటికన్నా క్షమించరాని తప్పు మా పిల్లను చులకనగా చూడటం మా పిల్లల పట్ల చులకనగా ప్రవర్తించడం. అందుకు గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని బెషరతుగా క్షమాపణ చెప్పి తీరాలి. ఈ అధికారి అణగారిన వర్గాల పట్ల సానుభూతితో ఉంటారా? అణగారిన వర్గాల పట్ల మీకు కనీస అవగాహన ఉందా? అసలు మీరు ప్రభుత్వానికి అధికార.. లేదా ప్రజలకు అధికార. ప్రజల అభీష్టానానికి అనుగుణంగా మీ నిర్ణయాలు ఉండాలి అంతేకానీ ప్రభుత్వానికి అనుకూలంగా కాదు మీకు తగని శాఖలో నీవు ఉన్నారు. మీకు మీరుగా స్వచ్ఛందంగా ఆ పదవి నుండి తప్పుకోవాలి లేదంటే తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ తరపున గురుకులాల తల్లిదండ్రులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయక తప్పదని ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## గ్రామసభలో పలు అంశాలపై తీర్మానం



**నాంపల్లి, మే ,31(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి ఎస్. ఝాన్సీ అధ్యక్షతన శనివారం సాధారణ గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పైపలైన్ లీకేజీ పనులు, వీధి దీపాలు ఏర్పాటు, పారిశుధ్యంనకు ఆటంకం కలిగించడం, అక్రమ నిర్మాణాలు, ప్లాస్టిక్ నిషేధం, వ్యాపారస్థులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అదేవిదంగా తడి పొడి చెత్త సేకరణకై ట్రాక్టర్ కు తగు ఏర్పాట్లు చేయడం, జీపి సిబ్బందికి యూనిఫామ్, సామాగ్రి కొనుగోలు, ఐడిస్ ఇవ్వడం, బ్లీచింగ్ కొనుగోలు చేయడం, నర్సరీ మొక్కల పంపిణి మొదలైన అంశాలపై చర్చించి తీర్మాణాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామపం చాయతీ కార్యదర్శి వెంకటేశం, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జప్తి వీరప్ప గూడెంలో... రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు

**మిర్యాలగూడ, మే 31,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడమండలంలోని జప్తివారిగూడెం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రయోగశాల నుంచి భూమికి అనే నినాదంతో జిల్లా వ్యాప్తం గా ఈ నెల 29 నుంచి జూన్ 12వ తేదీ వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞానకేంద్రం, గడ్డిపల్లి సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి ఐ.సి.ఏ.ఆర్ శాస్త్రవేత్తలు, కే.వి.కే-గడ్డపల్లి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వానకాలంలో అనువైన పంటలు, అధిక దిగుబడి నిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్దతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అలాగే నేరుగా విత్తే వరి సాగు గురించి వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.ప్రస్తుతం రైతులు ఒకే పంట పై ఆధార పడకుండా ఇతర మార్గాలైన పట్టు పరిశ్రమ పై మొగ్గు చూపాలని కోరారు. అలాగే భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు



డాక్టర్ జి ఆర్ రామకృష్ణ మూర్తి మాట్లాడుతూ భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు శాస్త్రవేత్త డాక్టర్ యామిని. అలాగే హానికరమైన పురుగుమందులు,ఎరువులను వాడకుండా సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండావ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షఫీ, మరియు 40 రైతులు పాల్గొన్నారు.

## మానసిక, శారీరక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం: ధనుంజయులు

### - సారాజిపేటలో ఉచిత వేసవి వాలీబాల్ శిబిరం విజయవంతంగా ముగింపు



**ఆలేరు, మే 31 (ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ, జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో సారాజిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణా శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే. ధనుంజయులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ కల్పిస్తోంది. క్రీడలు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సహనశీలత వంటి విలువలు కూడా విద్యార్థుల్లో పెంపొందిస్తాయి. యువ క్రీడాకారులు ప్రతిభను చాటుతూ జిల్లాకు పేరు తీసుకురావాలి అన్నారు. మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్య రామ్ నర్సయ్య మాట్లాడుతూ ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి నేను వ్యక్తిగతంగా క్రీడా దుస్తులు అందిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత అధికారి నికిత, పుష్ప మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ సర్పంచ్ బండ పద్మ, పర్వతాలు స్కూల్ చైర్మన్ పుట్టల జ్యోతి రామ్ నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ నడసంతల మధుసూదన్, ఇతరులు దివాకర్, రాకేష్, ప్రణయ్, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సౌకర్యాలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

### పట్టణంలో ట్రాఫిక్ అంతరాయ నియంత్రణ
### రోడ్డుకు ఇరువైపుల ఫుట్ పాత్ ఆక్రమణ తొలగింపు
### పాదచారుల మార్గాలను ఆక్రమించకూడదు




**నల్గొండ టౌన్ మే 31 (ప్రజా జ్యోతి)** ప్రజా సౌకర్యార్థం పాదచారులకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ ఫుట్ పాత్ (పాదచారుల మార్గం) ఆక్రమణ గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ సి.ఐ మహాలక్ష్మయ్య అన్నారు. పట్టణంలో రోడ్డుకు ఇరు వైపుల గల ఫుట్ పాత్ (పాదచారుల మార్గం)ను మరియు రహదారులపై అక్రమంగా ఆక్రమణ చేసి దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలకు,వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బంది




కలగజేస్తున్నారనీ పలువురు పిర్యాదుతో ప్రజా సౌకర్యార్థం జిల్లా ఎస్పీ ఆదేశాలతో పట్టణంలో రోడ్డు పక్కన ఫుట్ పాత్ ఆక్రమణ గురి చేసి దుకాణాలను ట్రాఫిక్ పోలీస్ మరియు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. పట్టణంలో రోడ్ల పక్కన, ఫుట్ పాత్‌లను ఆక్రమణకు గురి చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.కావున జిల్లా ప్రజలు, వ్యాపారస్తులు పాదచారుల మార్గాలను ఆక్రమించకుండా సహకరించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా ఆక్రమణల పైన నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని పునరాక్రమణకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు శ్రీనివాస్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీవిరమణ పొందిన పోలీసు అధికారులను ఘన సన్మానం

## - పోలీసు శాఖలో పని చేసే అవకాశం కలగడం గర్వకారణం జిల్లా ఎస్పీ




**నల్గొండ మే 31 (ప్రజాజ్యోతి)**జిల్లా పోలీస్ శాఖలో పనిచేయుటకు అవకాశం కలిగి ప్రజలకు సేవ చేయడం ఎంతో గర్వకారణం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ ఎం.డి ఖాసీం, ఏ.ఎస్.ఐ లు కె.నరసింహ రెడ్డి, పి.శేఖర్ లను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా లైన్ మెన్ సోమేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమం

## చేసిన సేవలతోనే ప్రత్యేక గుర్తింపు



**సూర్యాపేట టౌన్,మే 31(ప్రజాజ్యోతి)**:విధి నిర్వహణలో అందించిన సేవలతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని సూర్యాపేట టౌన్ వన్ ఏఈ సురేష్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయ ఆవరణలో టీజీఎస్ పిడిసిఎల్ లో వివిధ హోదాలలో పని చేసిన సూర్యాపేట టౌన్ వన్ లైన్ మెన్ చింతల సోమేశ్వర రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల సోమేశ్వర రావు తన విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసి ప్రత్యేక గుర్తింపును పొందారని అన్నారు.ఇచ్చిన పనిని పూర్తి చేయడంలో ముందుంటారని అన్నారు.అనంతరం సోమేశ్వరరావు మమత దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న,నాయకులు వెంకటనారాయణ,భూక్య శ్రీను,వల్లపు రమేష్,తోట్ల వెంకన్న,చింతల సాయి రిషిత,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాలక వీడు, మే 31 ( ప్రజా జ్యోతి ):** పాలకీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 30 సంవత్సరాల క్రితం విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. సుదీర్ఘకాలం తర్వాత ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని మురిసిపోయారు. ఉద్యోగరీత్యా వివిధ వృత్తులలో నిమగ్నమైన వారు ఇతర రాష్ట్రాల నుంచి సైతం స్నేహితులను కలవడానికి రావడం పట్ల మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. బాల్యంలో పాఠశాలలో అలవర్చుకున్న క్రమశిక్షణ తమ జీవితకాలంలో ఎంతగానో ఉపయోగపడిందని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఉపాధ్యాయులు తెలుగు పండిత్ వీరభద్ర శర్మ, రామారావు, సుధాకర్, జగన్నాథం, సత్తయ్య, ప్రస్తుత మండల ఎంఈఓ వింజమూరు వెంకటయ్య, విజయలక్ష్మి, పొదిల రాములను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులు మట్టపల్లి, కమలాకర్ రెడ్డి, వీరభద్రం, వీరారెడ్డి, రజిని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ సువార్త దంపతులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

## రాష్ట్ర క్రైస్తవ నాయకులు దుర్గం ప్రభాకర్



**గరిడేపల్లి,మే 31,(ప్రజా జ్యోతి):** మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో బేతేల్ ప్రార్థన మందిరం నందు హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలో షిప్ చైర్మన్ మరియు బెతెల్ ఇవాంజికల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు తలకప్పల దయాకర్ సువార్త దంపతులకు 29వ వార్షికోత్సవం సందర్భంగా నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవ మేసా దేవ సహాయం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ వివాహాది శుభాకాంక్షలు తెలిపారు. నిగర్వి స్నేహశీలి మృదు స్వభావి గొప్ప దైవజనులు అని ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నెన్నో జరుపుకోవాలని వారు భగవంతుని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రేవ. అనిపాక రవికాంత్,జిల్లా సెక్రెటరీ రేవ.మాతంగి పీటర్, హుజూర్నగర్ సెక్రెటరీ దేవదానం,హుజూర్నగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్, అధ్యక్షులు పాస్టర్ హానోకుపీటర్,ఊటుకూరి రాజు,గుగులోతు రవి నాయక్, ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ కొత్తపల్లి జోసెఫ్,బండారు సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకుకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## - యువతను చెడు వ్యాసనాల నుండి రక్షిద్దాం

## - వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి

**భూదాన్ పోచంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి)** దేశంలోని యువత పొగాకుతో చేయబడే ఉత్పత్తులకు దూరంగా ఉండి, వాటిని ఉపయోగించకుండా ఉండి పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలని వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి కోరారు. పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం " సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, హుక్కా, సిగార్లు, ఎలక్ట్రానిక్ సిగరెట్లు, నమిలే పొగాకు, నికోటిన్ పౌచ్‌లు, షిషా లేదా మరేదైనా పొగాకు వాటిని తీసుకోవడం పూర్తిగా ప్రజలు మానివేయాలని కోరారు. పొగాకు ఉత్పత్తులు వాడటం వలన ప్రజలు ఎన్నో రకాల వైద్య పరమైన దుష్ప్రపరిణామాలు, రోగాలను కొనితెచ్చుకుంటున్నారు. కావున ప్రజలు ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతా రెడ్డి సూపర్వైజర్లు అరుంధతి శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు బేగ్ భవాని వాణి నాగమణి లత ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన వృద్ధురాలు



**మిర్యాలగూడ, మే 31,( ప్రజాజ్యోతి ):** మండలంలోని యాద్గార్ పల్లి కి చెందిన 60 సంవత్సరాల వృద్ధురాలు అన్న పూరి ఎల్లమ్మ ఈనెల 27 నుండి కనిపించకుండా పోయినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య శనివారం తెలిపారు. గత రెండు నెలలుగా వయోభారంతో మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలు ఈనెల 27న ఇంటి ముందర మెట్లపై కూర్చుని ఉండడం తో కుటుంబ సభ్యులు ఎవరి పనుల్లో వాళ్ళు ఉన్నారని, అనంతరం పరిశీలించగా వృద్ధురాలు ఎటో వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఆమె ఆచూకీ కోసం పలుచోట్ల వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో మనవడు అన్న పూరి జయంత్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వృద్ధురాలి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్సై లక్ష్మయ్య కోరారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

**హాలియా,31(ప్రజా జ్యోతి) :** నాణ్యమైన విత్తనాలు పంట మార్పిడితో అధిక దిగుబడి వస్తుందని కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు వీ.రమ్య జి స్వాతి లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చలమారెడ్డి గూడెం గ్రామంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు పంట అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. రసాయనాలను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు.విత్తనాలు ఎరువులను విక్రయించిన రసీదులు భద్ర పరచాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఏడిఏ యం.సరిత, మండల విస్తరణ అధికారి డి. విజయ్,మాజీ ఎంపీటీసీ ఆర్. రాంబాబు,రైతులు పాల్గొన్నారు.



## పొగాకు మన శరీరానికి విషంతో సమానం

**ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం డా,వి. నరేష్**



**గరిడేపల్లి,మే 31(ప్రజా జ్యోతి):** పొగాకు మానవ శరీరానికి విషంతో సమానమని గరిడే పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వి నరేష్ అన్నారు. గ్రామంలో పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా నోటి, ఊపిరితిత్తులు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.పొగాకు వలన వచ్చే దుష్పరిణామాలు గురించి వివరించి,బీడీ,సిగరెట్ తంబాకు పాన్ గుట్కాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెండెం వీరయ్య పిహెచ్ ఎన్ శారద,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,సూపర్వైజర్ అంజయ్య గౌడ్,ఫార్మసిస్ట్ కృష్ణ,సెక్రటరీ నాగేశ్వరరావు,ఏఎన్ఎంలు కవిత,అంజలి, బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ స్క్రైబ్ డిజిటల్ యాజమాన్యంపై పోలీసులకు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు



**చౌటుప్పల్, మే 31 ( ప్రజా జ్యోతి ) :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు పరస్పరం దూషించుకున్నట్లుగా అసత్య కల్పిత వార్త కథనాన్ని ప్రచురించి ప్రజా ప్రతినిధులను అవమానించడమే కాకుండా సమాజాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించిన తెలంగాణ స్క్రైబ్ డిజిటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం సాయంత్రం చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ కు స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, రామాలయం చైర్మన్ మురళి, నాయకులు బోయ దేవేందర్, మొగుదాల రమేష్, సుర్వి నరసింహ, బోడిగే బాలకృష్ణ, బాబా షరీఫ్, కంచరకుంట్ల రాంరెడ్డి, బొంగు జంగయ్య, రావుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల వెంకట నరసింహారెడ్డి మృతి బాధాకరం.

**-కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్.**



**మునగాల మే 31 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయులు, మాజీ వార్డ్ మెంబర్, కాంగ్రెస్ పార్టీ మునగాల మండలం అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి తండ్రి కొప్పుల వెంకట నరసింహారెడ్డి మృతి బాధాకరమని కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో నరసింహారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా గురువారం ఆమె నరసింహారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు “ప్రధాని మోడీ”

**- పోచంపల్లిలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షిరాభిషేకం**

**- కిసాన్ సెల్ అధ్యక్షులు సురకంటి భూపాల్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో వరిపై మద్దతు ధర 69 రూపాయలు పెంచడం, యూరియా డి ఏ పి సబ్సిడీ కింద అందజేస్తూన్నారు. అలాగే వరి గోధుమలు కందులు సజ్జలు రాగులు జొన్నలు మొక్కజొన్నలు పెసర్లు వేరుశనగ పొద్దుతిరుగుడు సోయాబీన్ పత్తి వివిధ పంటలపై ధరలు పెంచి “ప్రధాని మోడీ” రైతు బాంధవుడు అయ్యారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సురకంటి భూపాల్ రెడ్డి మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు డబ్బికారి సాయిష్ జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి జిల్లా



చేనేత సెల్ జిల్లాకన్వీనర్ గంజి బసవలింగం నోముల గణేష్ ప్రభాకర్ వెంకట్ రెడ్డి హరీష్ లింగస్వామి లచ్చుమయ్య చంద్రాస్ శ్రీనాథ్ మల్లేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..!



**నిడమనూరు,మే31 (ప్రజాజ్యోతి):** నిడమానూరు మండలంలో భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం (2025) అమలులో భాగంగా జూన్ 3వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సందర్భంగా నిడమనూరు మండలంలోని 29 గ్రామాలకు గాను 15 రెవిన్యూ గ్రామంలో మాత్రమే భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల వారిగా ఈ సదస్సులు నిర్వహిస్తునట్లు తహసిల్దార్ జంగాల కృష్ణయ్య శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా జూన్ 3వ తేదీ నుంచి 20 తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**-మండలంలో రెండు టీంలు ఏర్పాటు**

మొదటి టీం -తహసిల్దార్ కృష్ణయ్య,ఆర్ఐ డి.రాజవిక్రమార్క, ఆర్ ఐ సందీప్, సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ,
సర్వేయర్ విజయ్, జూనియర్ అసిస్టెంట్ హాఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్
,బి.ఆంజనేయులు,సిహెచ్ . జనార్ధన్,
ఆధ్వర్యంలో భూ భారతి గ్రామసభలు నిర్వహిస్తారు.జూన్ 3న బొక్కమంతుల పహడ్ (గ్రామపంచాయతీ కార్యాలయంలో),4నవేంపాడు,5న సూరేపల్లి ,6న గుంటిపల్లి,9న ఊట్కూరు,10న శాఖాపురం, 11న మారుపాక,12న వెనిగండ్ల,13న రేగులగడ్డ, 16న ఎర్రబెల్లి,17న తుమ్మడం,18న వల్లభాపురం,19న ముప్పారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తారు.అదేవిధంగా20న నిడమనూరు(రైతువేదిక) గ్రామాల్లో ఈ తేదీలలో గ్రామసభలు ఉంటాయని పేర్కొన్నారు.

**-భూ భారతి గ్రామసభ రెండు టీం**

రెండో టీం ఉప తహసిల్దార్ మల్లికార్జున్ ,ఆర్ఐ . సందీప్, జూనియర్ అసిస్టెంట్ హాఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్ ఆధ్వర్యంలో భూ భారతి గ్రామసభలు నిర్వహిస్తారు. 20న బంకాపురం గ్రామంలో గ్రామసభలు ఉంటాయని తెలిపారు.

## జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ మే 31(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఉదయాదిత్య భవన్లో తహసీల్దార్లు, సర్వేయర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తో రెవెన్యూ సదస్సుల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని, అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం-2025 ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే వివరాలను ముందుగానే ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని, ఆయా గ్రామాలలో నిర్వహించే సదస్సులకు ఒక రోజు ముందే టాం, టాం ద్వారా ప్రచారం కల్పించాలని, అంతేకాక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, వాట్సాప్ ల ద్వారా ప్రచారం చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని, ప్రతిరోజు సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆ రోజు వచ్చిన దరఖాస్తులపై చర్చించాలని తెలిపారు. దరఖాస్తుల డేటా కోసం ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలన్నారు. దరఖాస్తు స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రశీదు ఇవ్వాలని, దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజించి ప్రతిరోజు దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. అంతేకాక చిన్న మండలాలలో దరఖాస్తులు తక్కువగా వచ్చిన చోట చదివి సిద్దంగా ఉంచుకోవాలని, దరఖాస్తులు అన్నింటిని జాగ్రత్తగా భద్రపరచాలని అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్ని రిజిస్టర్లు జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇతర రెవెన్యూ అంశాలను సమీక్షిస్తూ... రాష్ట్ర ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు మాసాల కు సంబంధించి రేషన్ బియ్యాన్ని ఒకేసారి లబ్ధిదారులకు ఇవ్వాలని ఆదేశించినందున 3 నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిస్తున్నారని, తహసిల్దార్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, రేషన్ బియ్యాన్ని చౌక ధరల దుకాణాల లోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని, 3 నెలల బియ్యం పంపిణీ విషయాన్ని అందరికీ తెలియజేసి తీసుకు వెళ్ళాలా చూడాలని కోరారు. బియ్యం అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ విషయంపై తక్షణమే డీలర్లతో సమావేశం నిర్వహించాలని, సన్న బియ్యం పంపిణీ పై ఎట్టి పరిస్థితులలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను ఏవిధంగా పూరించాలో వివరించారు.ప్రతి దరఖాస్తుకు గ్రామాల వారిగా రసీదు ఇవ్వాలని, దరఖాస్తులు కేటగిరీ వారీగా విభజించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు, ప్రజావాణి ఫిర్యాదులు, కోర్టు కేసులు,ప్రజావాణి పిటిషన్లు, ఎలక్షన్ కు సంబంధించిన విషయాలపై సమీక్షించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి లు మాట్లాడారు. పైలెట్ మండలం నకిరేకల్ తహసిల్దార్ జహీర్ నకిరేకల్ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల అనుభవాలను సమావేశానికి హాజరైన వారికి తెలియజేశారు.



# యోగ ఆటలు అందరూ నేర్చుకోవాలి

**- యువజన క్రీడల జిల్లా అధికారి కీసరు ధనంజనేయులు**








**సంస్థాన్ నారాయణపురం, మే 31, (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరూ యోగా క్రీడలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా క్రీడల యువజన సర్వీసుల శాఖ అధికారి కీసరు ధనంజనేయులు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ధనంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ధనంజనేయులు మాట్లాడుతూ క్రీడలు యోగా వల్ల మానసికంగా శారీరకంగా ఎదుగుదల ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో క్రీడలలో పాల్గొనాలని సూచించారు. దీని ద్వారా భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగవచ్చన్నారు. అదేవిధంగా భేటీ బచావో బేటి పడావో ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ట్రైన్ ఎస్సైగా పనిచేస్తున్న కట్టా శివ శంకర్ రెడ్డి, జిల్లా మహిళ బాలికల సాధికారిత ఉద్యోగి భార్గవి, టైక్వాండో మాస్టర్ గుర్రం కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు, బద్దుల మురళి, తెలంగాణ బిక్షం, మాస్టర్ భరత్ ,వెంకటేష్, నరేష్ ,రవికాంత్ ,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి**

**అవసరమైతే రైన్ ప్రూఫ్ టెంటు వేయించాలి**

**వేడుకలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు**

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు మంత్రి కోమటిరెడ్డి రాక**



**నల్గొండ మే 31 (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జూన్ 2వ తేదీన పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను కోరారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ఇందుకుగాను అవసరమైతే రైన్ ప్రూఫ్ టెంటు వేయించాలని చెప్పారు .వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించాలని, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలను అందించే వైద్య ఆరోగ్య, ఫైర్ ,ఆర్అండ్ బి తదితర శాఖలు వారి శాఖల ద్వారా ముఖ్యమైన సేవలు ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని అన్నారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని డీఈఓ ను ఆదేశించగా,వేడుకలకు వచ్చే వారందరికి కుర్చీలు, తాగునీరు ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేయాలని కోరారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, వేడుకల నిర్వహణలో భాగంగా పోలీస్ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకల వివరాల షెడ్యూల్ ను తెలిపారు.జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని,ఉదయం 9 గంటల 45 నిమిషాలకు క్లాక్టవర్ సెంటర్ లోఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంత్రితో పాటు ,జిల్లా కలెక్టర్ ,ఎస్పీలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తారని, ఉదయం 10 గంటలకు పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాక ఆవిష్కరణ ,శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ సుదర్శన ఉంటుందని తెలిపారు.క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో డయాస్ తో పాటు, ఇరువైపుల ప్రముఖులు ప్రజలు, మీడియా, అధికారులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని,వర్షం వచ్చినా తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ,పరేడ్ గ్రౌండ్లో మున్సిపల్ కమిషనర్, తసిల్దార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ ద్వారా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్యమైన శాఖలు శకటాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆయా కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఉద్యోగులందరూ పోలీస్ పరేడ్ మైదానంలో హాజరు కావాలని చెప్పారు.విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో ఎస్ ఈ తో కోరారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# టిజేఎఫ్ రజతోత్సవ సభకు తరలి వెళ్ళిన జర్నలిస్టులు



**ఆత్మకూరు (ఎం) మే 31 (ప్రజా జ్యోతి):** హైదరాబాదులోని జలవిహార్ లో జరిగిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 సంవత్సరాల వేడుకలలో భాగంగా నిర్వహించిన సభకు శనివారం ఆత్మకూరు (ఎం) మండల జర్నలిస్టులు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ( %ఎ%-143) మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు రేగోటీ పాండు రంగం, చెరుకు మల్లేష్, లోడీ భాస్కర్, కడిగళ్ళ వెంకటేష్,మల్లం నవీన్, గాడిపల్లి ఉదయ్ కుమార్,మామిడి ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న వారిపై కేసు నమోదు.

**-మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్.**

**మునగాల మే 31 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన మామిడి ఎల్లయ్య కు మునగాల గ్రామానికి చెందిన చలమల త్రివేణి తో గత మూడు నెలల క్రితం ప్రేమ వివాహం జరిగింది. ఆ సమయంలో త్రివేణి తమ్ముడి స్నేహితుడైన పిట్టల గోపి కి మామిడి ఎల్లయ్య కుటుంబ సభ్యులతో పంచాయితీ జరిగింది. అట్టి పంచాయతీని మనసులో పెట్టుకొని శనివారం మామిడి ఎల్లయ్య మరియు అతని స్నేహితులైన ఎలుగూరి గోపి, బండారు గోపికృష్ణ ,మిట్టగంపుల నవీన్, ఎలుగురి గోపి, సిగ వీరబాబు లు ఆరుగురు కలిసి అక్రమంగా పిట్టల గోపి ఇంటిలోకి ప్రవేశించి గోపి వాళ్ళ అమ్మ సీతారావమ్మ ను బూతులు కొట్టి చంపుతాను అని బెదిరిస్తుండగా అట్టి గొడవ జరుగుతున్న విషయం పోలీసులకు తెలియగా డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు శ్రీకాంత్ బాలకృష్ణ అట్టి గొడవ దగ్గరికి వెళ్లి ఆపే ప్రయత్నం చేయగా వారిపై తాగిన మైకంలో పై ఆరుగురు కానిస్టేబుల్స్ అని కూడా చూడకుండా గల్లా పట్టుకొని కొట్టడం జరిగింది. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న ఆరుగురిపై కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మిర్యాలగూడలో సందడి చేసిన బద్మాషులు చిత్ర బృందం

**రాఘవ థియేటర్లో జిందగీ బిలాలే సాంగ్ విడుదల**




**మిర్యాలగూడ, మే 31,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలో శనివారం బద్మాషులు సినిమా చిత్ర బృందం సందడిచేసింది.పట్టణంలోని రాఘవ థియేటర్ వద్దకు వెళ్లి ప్రేక్షకులతో ముచ్చటించింది.తొలుత స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలసి జూన్ 6న విడుదల కాబోతున్న బద్మాషులు సినిమా బ్రోచర్లు ను విడుదల చేశారు.కథానాయకులు చింతల మహేష్, విద్యాసాగర్ కారంపూరి, మురళీధర్ గౌడ్, దర్శకుడు శంకర్ చేగూరి లు సినిమాలోని సంభాషణలను చెప్పి ప్రేక్షకులను కొంతసేపు అలరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్మాషులు సినిమా ప్రోమోషల్ సాంగ్ జిందగీ బిలాలే సాంగ్ విడుదల చేయడం జరిగిందని ఈ సాంగ్కు,సినిమా టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'బద్మాషులు' శంకర్ చేగూరి దర్శకత్వంలో బి. బాలకృష్ణ, ఇ.రామ శంకర్ నిర్మించారనితెలిపారు.ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయని అన్నారు డైరెక్టర్ శంకర్ చేగూరి. వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారని తెలిపారు.తమ సినిమాని జూన్ 6న థియేటర్లో చూసి ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. కథానాయకుడిగా నటించిన మహేష్ చింతల ఇదే నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలానికి చెందిన వ్యక్తి కావడం, అతను మిర్యాలగూడ లోనే విద్యాభ్యాసం చేయడంతో అతని మిత్రులంతా మహేష్ ను ఘనంగా సన్మానించారు. సినిమా విజయవంతమై మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.